# సంస్కర్త

పతితులను సంస్కరించి, సన్మార్గ రతులను కావించి సంతోషించే కోవలో వారే అవధాని మాష్టారు. పాపపంకిలమైన ప్రాపంచిక, సుఖాలలో మునిగి తేలుతూన్న అనేక మంది, అభాగ్యులను, అమాయకులను బ్రోచి రక్షించిన ఘనత అవధానిమాష్టారికే దక్కింది. తనయావజ్జీవితాన్ని సంస్కరణలో వెచ్చించి తన జీవితమే సంస్కరణ, సంస్కరణయే తన జీవితమనే అపూర్వస్థితి కొచ్చిన మహామహులనే చెప్పాలి మాష్టారిని. సంస్కర్తగా తానెన్ని సత్కార్యాలను నిర్వహించారో, ఆయనకే సరిగా తెలియదు. మాష్టారిని గురించి అతిశయోక్తి లేకుండా సత్యదూరంకాని విషయం ఒక్కటే చెప్పాలంటే 'ఆయన ఆశయాదర్శాలను నిత్య జీవితంలో సాధిస్తూ, సంతసించే మహాజ్ఞాని' అని మాత్రమే!

మాష్టారు రామాపురం జేరిన కొత్తల్లో జూదరిగా, త్రాగుబోతుగా, పచ్చి రౌడీగా తిరుగుతూ లోకానికి వెరవని వెంకన్న కాపు ఈనాడు పెద్ద మనుషుల జాబితాలో జేరి లక్షణంగా పెళ్ళాం బిడ్డలతో కాపురంచేసుకుంటూ, బ్రతుకుతున్నాడంటే అవధాని మాష్టారి చలవే!

ప్రక్కవూరి కరణంగారి పెద్ద కొడుకు భగ్నహృదయుడుగా మారిపోయి, వేళకు అన్నపానాదులు మాని పిచ్చి పిచ్చి వేషాలు వేస్తుంటే అర్ధరాత్రికి అర్ధరాత్రి మాష్టారిని తీసికొని వెళ్ళి, చెట్టంత కొడుకును కరణంగారు దక్కించుకొన్నారంటే, అవధాని మాష్టారి ప్రతిభవల్లనే కాదా? ఇలా చెప్పుకుపోతే ఎన్నో సంఘటనలు కళ్ళకు కొట్టొచ్చినట్లు కన్పిస్తాయి.

అసలు మాష్టారి దగ్గరవున్న సంస్కరణాస్త్రాలలో దివ్యాస్త్రాలు, వారి సహజ వాగ్ధోరణి, ప్రతినిత్యం వారుచేసే పురాణ కాలక్షేపం ఈ రెంటితోనే మూడు పాళ్ళు ఆయన ప్రతిభ అలా వెలుగుతోంది.

మాష్టారిసంస్కరణకు అర్థం కేవలం, మన సమాజంలో జీర్ణించిన మూఢాభిప్రాయాలను, ఆచారాలపేరుతో పేరుకుపోయిన కుళ్ళును కడిగివేయటమే కాదు, ప్రతిగృహంలోనూ కొద్దిపాటి అజ్ఞానంవల్ల చెలరేగి చిల్లరకలతలను త్రుంచివేసి, శాంతిభద్రతలను నెలకొల్పటం లాంటివికూడ జేయుతాయి.

ఇంతబాదరబందిపడి ప్రతినిత్యం పరుల జీవితాలను సరిదిద్దటంలో జీవితాన్ని ఖర్చు చేసికొనటం కేవలం నిస్వార్థంగానేనా? అనేప్రశ్న వేస్తే "అవును" అని గట్టిగా చెప్పవచ్చు.

జీవితంలో మోసపోయి, దగాపడి, నానా బీభత్సమై లెక్కలేనన్ని చెడుమార్గాల పతనమైనవారిని సైతం ఓపికతో, సహనంతో, దయతో సంస్కరించి వారలకొక మార్గాన్ని చూపేవరకు నిద్రించేవారు కాదాయన.

అవధానిమాష్టారు బి. ఏ. చదివేరోజుల్లో కూడ, కళాశాలలో సంస్కారభావాలకు, విశాలహృదయానికి పేరెన్నికగన్నారు. అప్పట్లో కాసులెగగొట్టె సినిమాలకుహాజరయ్యే

**గంధం యాజ్ఞవల్క్య శర్మ**

విద్యార్థులనుసంస్కరించటంలో కృతకృత్యులవుతూ వుండేవారాయన. కాలపరిభ్రమణంతోపాటు అవధాని గారు, బి.ఏ.బి.ఇడి. గా మారి మాష్టారయ్యారు. అసలే సంస్కారణాభిమాని' తోడుగా బి. ఇడి. లో చదివిన ఫిలాసఫీ, సైకాలజీలు, వంట జీర్ణించుకోవటంతో, కాళ్ళదగ్గరికొచ్చిన హైస్కూలు వుద్యోగాన్ని కాదని కోరికోరి ఎలిమెంటరీ స్కూలుమాష్టారుగా వెంచేశారు. అలా చేయటానికి కారణం, తన ఆశయనిర్వహణ, ఆదర్శసాధనలు, పల్లెలలో కాని కొనసాగవని ప్రజాసేవకు అనువైనప్రదేశాలు పల్లెలేనని, ఆయనకున్న స్థిరాభిప్రాయంమాత్రమే.

ఉపాధ్యాయవృత్తిలో చేరిన కొద్దిరోజులకే అవధాని మాష్టారి అసాధారణ ప్రతిభ సుగంధంలా నలుమూలలా వ్యాపించింది. మాష్టారు యెక్కడకు బదిలీఅయినా అక్కడల్లా ఆయనంటే ఓవిధమైన గౌరవం లభించేది.

కష్టాలలో సైతం ధైర్యాన్ని అవలంభించి, తను పవిత్రంగా నమ్మినదానిని నెరవేర్చటానికి వెనుకాడరాదనే ఆయన ప్రబోధాలు మామూలు మాటలైనా మాష్టారి నోటివెంటవెలువడటంతో అవేవోగావుంజేవి కాసిస్తున్నట్లు.

మాష్టారిభార్య జానకమ్మగారి చావు తరువాత సంఘటనలు పరిశీలిస్తే మాష్టారి ప్రబోధాలు, కేవలం పరులకే కాదు, ఆయన నిత్య జీవితంలో కూడ వాటి నాచరించగలడనే అభిప్రాయం గలుగుతుంది.

అవధాని మాష్టారు రామాపురం బదిలీఅయి వచ్చిన కొద్దిరోజులకే టైఫాయిడ్ వచ్చి జానకమ్మగారిహాలోకయాత్ర చాలించారు. కంట తడిపెట్టనివారులేరావూరిలో, అలాంటి కష్టదశలోనూ కష్టాలలో ధైర్యాన్ని విడనాడరాదనే మాటలను స్మరిస్తానే తలవొగ్గాడా దైవనిర్ణయానికి మాష్టారు. ఆనాటినుండి అవధాని మాష్టారు సామాన్య మానవులుగా కాక ఒక అసాధారణ వ్యక్తిగాను, భగవత్స్వరూపంగాను మెదిలారు ప్రజలదృష్టిలో

ఆదర్శసాధనలో మాష్టారిది ఏనాడూ వెనుకంజకానే కాదు.

జానకమ్మగారు చనిపోయేనాటికి మాష్టారికి నిండా 35 సంవత్సరాలు పూర్తికాలేదు. బంధుమిత్రులు, ఆప్తులు మాష్టారిని మళ్ళీ వివాహం చేసికోమని సలహాలివ్వనాగారు. మాష్టారి బాబాయి రంగనాథంగారు ప్రత్యేకించి కొన్ని సంబంధాలనుగూర్చి వాకబుచేసి మరీ వచ్చారుగ రామాపురం. కాని ససేమిరా మాష్టారి ప్రయత్నాలకు వొప్పుదల చూపలే. 'గతించిందేదో గతించింది. మళ్లీ నన్నా ఊబిలోకి లాగకండి' అంటూ తమ నిర్ణయాన్ని బయటపెట్టారు. 'ఒంటరిగానే తన జీవితశేషాన్ని తన చిటితల్లి పెంపకానికి వినియోగిస్తాననికూడ తేల్చి చెప్పారు. అవధాని గారి నిర్ణయానికి సామాన్యంగా అడ్డే లేదు.

“అదేమిటి పంతులుగారూ, తమరు పెద్దలు, మంచి చెడ్డా తెలిసినోరు; నాలాంటి యెదవనిసైతం బాగుచేసినోరు; అటువుంటి మీరే అట్టా మాట్టాడితే, యెట్టా? ఆపసికందు కోసమైనా ఒక ఆడకూతురిచేత ఇట్టింట దీపం పెట్టించండి' అంటూ ఓనాటి సాయంత్రం కాలువగట్టున సంధ్యవార్చుకొని వస్తూన్న అవధానిగారితో, గతంలో వారిచే సంస్కరింపబడ్డ వెంకన్న కాపు అంటే మాష్టారేమన్నారు?

నిండుకుండలా ఓ చిరునవ్వు నవ్వి... "వెంకన్నా నీ వన్నట్లు పెద్దనే అయితే, నా కిప్పుడు మళ్ళీ పెళ్ళెందుకు చెప్పు, అపని కందుకోసమే నే పెళ్ళాడాననుకో! రేపా వచ్చే మారుతల్లి, సరిగా చూడకపోతే నా చిట్టితల్లి శోభ యెంతటి పిచ్చి పంట అవుతుందో వూహించు" అన్నారు. వెంకన్న కాపు ఏదో నీళ్లు నమిలినట్లు మాట్లాడాడే కాని, మాష్టారి మాటలకు తిరిగి గట్టిగా సమాధానం చెప్పలేక పోయాడు.

అదే రోజు మంచిచెడ్డా మాట్లాడడానికొచ్చిన కరణంగారూ, అదే విషయాన్ని కదిలించి చూచారు మాష్టారి దగ్గర.

సమాధానంగా మాష్టారు 'కరణంగారూ! కేవలం స్వార్థచింతనతో మన మొక్కప్పుడాచరించే కార్యాలు యెంతటి దుష్ఫలితాలిస్తాయో, చెప్పలేం చూడండి. కాకపోయినా అనుభవించాల్సిన జీవిత సుఖాన్ని అనుభవించాం! ఇక అనాది మానవుడితో పోలిస్తే చెప్పలేం కాని, యీ కాలానికి 35 సం॥ లంటే 'సంధ్య' అన్న మాట, ఏమంటారు?" అంటూ సూటిగా ప్రశ్నించేపాటికి, కరణంగారు, మళ్ళీ మాట్లాడలేక పోయారు.

అవధానిగారు తమ నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పినా, వారి బాబాయి రంగనాథం గారు మరికొన్ని పాచికలు వేసి చూచారు.

ప్రతిరోజూ రివాజుగా పంతులుగారి పురాణ కాలక్షేపానికి, అతిభక్తి శ్రద్ధలతో హాజరయ్యే పెద్దముత్తైదువ సీతమ్మగారు, ఓనాడు పురాణ కాలక్షేపానంతరం పంతులుగారిని పరామర్శించి "నాయనా! ఆ చిట్టితల్లితో యెన్నాళ్ళని అవస్థ పడుతూ చెయి కాల్చుకొంటావు? ఈ జీవితం వచ్చే పొద్దా, పోయే పొద్దా. నా మాట విను" అంటూ తల్లిలా బుజ్జగించింది. అందుకు మాష్టారు తల్లిదగ్గర మసలే కొడుకు లాగనే "పిన్నిగారూ! మానవ జీవితాలలో వచ్చే ప్రొద్దులేవో, పోయే ప్రొద్దు లేవో మనం నిర్ణయించలేము గాని యీ క్షణిక జీవితంలో ఆటుపోటు లెప్పుడు సంభవిస్తాయో ఎవరికి తెలుస్తవి కనుక? యీ జన్మకు చేతులు కడుక్కొన్నాను. మళ్ళీ నన్నా మాయలో కాహ్వానింపకమ్మ అంటూ నమస్కరించాడు. సీతమ్మగారు మాత్రమేమిచేస్తారు? 'మహాజ్ఞానికి మనమూ చెప్పేవాళ్ళు' మనుకొంటూ, 'సుఖీభవ నాయనా' అంటూ సాగిపోయారు.

రంగనాథంగారు చివరిసారిగా ప్రయత్నించిచూచారు.

వేకువజామున నిద్రమేల్కొని "పంజీకటి కవ్వల యెవ్వం డేకాకృతివెల్గు నతని నే సేవింతున్" అంటూ దైవప్రార్థన చేసికొంటూన్న పంతులుగారిని "నాన్నా నీవు పెళ్ళెందుకు చేసికోవూ" అంటూ ప్రశ్నించిన చిట్టితల్లికి, వెంటనే సమాధానమేం చెప్పాలో తోచక గతుక్కుమన్నారు మాష్టారు. ఆ అమాయికకు సమాధానమెలా యివ్వాలో వెంటనే ఆలోచింపలేకపోయినా, యీ ప్రశ్న ఆ చిన్నహృదయంలో వుద్భవించలేదని గ్రహించారు. అందుకే ఆ చిట్టితల్లి మనసు నొచ్చకుండా. ప్రక్కగదిలోవున్న బాబాయికి వినబడేలా "తప్పమ్మా. జీవి, ఒక జన్మలో జన్మించేదొకసారి మరణించేదొకసారి," అందుకే పెళ్ళిచేసికొనేది వొకసారే, ఈ ధర్మాన్ని భగవంతుడు మనకు ప్రసాదించారమ్మా. ఈ ధర్మాన్ని మన మపవిత్రం చెయ్యకూడదు కదూ?" అంటూ బుజ్జగించారు. ఈ మాటలు విన్న రంగనాథంగారు చాల అభిమానపడి మరునాడే రామాపురంనుండి వెళ్ళిపోయారు. దానికి కారణం, ఆయన తన యాభయ్యోపడిలో మూడవ వివాహం చేసికోవటమే.

మాష్టారిలా అనటానికి కారణం, తన నిర్ణయాన్ని ఖండితంగా చెప్పటమే కాని పోటుమాటగా బాబాయి మనస్సు నొప్పించటం కానే కాదు. అసలా మాటకొస్తే మాష్టారిగారికి వారి బాబాయంటే భక్తిభావం, పితృభావం పెనవేసికొనే వున్నాయి. రంగనాథంగారిలా చిన్నపుచ్చుకొన్నారని తెలిసి మాష్టారి మనసు చివుక్కుమంది. తనకు చెప్పకుండా బాబాయి వెళ్ళిపోయినందుకు బాధ వేసింది. కాని యేంలాభం. బాబాయే తనకు కన్పిస్తే క్షమాపణ కోరేవుండేవారు. అవసరమైతే ఆయన మనసును సంస్కరించేవారు.

మాష్టారి వివాహసందర్భంలో యిలాగే మరికొందరు జోక్యంచేసికొని, వారి నిశ్చయానికి కలవరపడి విరమించుకొన్నారు తమ ప్రయత్నాలను. అలా జోక్యంచేసికొని విఫలురైనవారెవ్వరూ, యీషణ్మాత్రం బాధపడలేదు, ఆయనంటే అసహ్యాన్ని పెంపొందించుకోలేదు మాష్టారి బాబాయిగారొక్కరుతప్ప. పైగా మరికొందరికి మాష్టారంటే భక్తిప్రపత్తు లెక్కువయ్యాయి.

అవధానిమాష్టారుమాత్రం తనకు జరిగిన పరీక్షకు, ఆత్మవిశ్వాసంతోనూ, ధైర్యంతోనూ, త్రికరణశుద్ధితోనూ ఎదురునిల్చారు ఓప్రక్క యిందరిమాట కాదంటున్నాననే బాధావీచిక పొడచూపినా!

ఇంత విషయం ఎందుకు చెప్పాలిసివచ్చిందంటే, మాష్టారి ఆశయాదర్శాలకు ఆచరణకు గల సంబంధాన్ని తెలియజేయటానికే.

* * *

ప్రశాంతంగా మామూలుదారినే నడుస్తోన్న మాష్టారి జీవితశకటం, ఓనాడు ఆశించని ఓమలుపు తిరగటానికి దాసనే పాత్రధారి కారణమౌతాడని యెవరూహించారు?

దాసంటే ఎవరో కాదు, మాష్టారి పురాణ కాలక్షేపానికి రివాజుగా హాజరయ్యే సీతమ్మగారి పుత్రరత్నమే! అసలు పేరేదోగాని వ్యవహారనామం మాత్రం దాసనే ప్రపంచానికి తెలుసు.

దాసు పట్నంలో బి. ఎస్‌సి. చదువుతూ వున్నవాడు కాస్తా పిడుగులా ఊడిపడ్డాడానాటి సాయంత్రం రామాపురానికి—వస్తూనే అత్యవసరంగా తనకు 'ప్రక్కింటి సరోజతో పెళ్ళికావా'లంటూ కూర్చున్నాడు. సీతమ్మగారిగుండెలు గుభేలుమన్నాయి. తమవర్ణంగాని పిల్లను వివాహమాడతాననటం! అదికాక తరతరాలనుండి ఆ వెంకయ్యగారి కుటుంబానికి తమకి బద్ధవైరం కూడాను! 'కూడదని' చెప్పిన సీతమ్మగారికి 'వీల్లేదని' ఖండితంగా పలికిన తండ్రి రాఘవయ్యగారికి "కూడాలి, వీలూపడాలి" అంటూ సమాధానం చెప్పాడు దాసు. ఎందరు ఎలా చెప్పినా లాభం లేకపోయింది. ప్రతినిత్యం రాద్ధాంతాలు, తగాదాలు—సీతమ్మగారి హృదయం క్షోభించింది. చెట్టంత కొడుకు చేతికి కాకుండా పోతున్నాడనే బాధతో...కంట తడితో సీతమ్మగారు అవధాని మాష్టారిదగ్గరికొచ్చి గాథంతా చెప్పి దాసు మనసుమార్చి పరిస్థితులు చక్కబరచమని బ్రతిమిలాడింది.

"సరేలే పిన్ని...ఏదో చిన్నతనం... దాసునోసారి నేను రమ్మన్నానని చెప్పూ' అంటూ భరవసా యిచ్చారు మాష్టారు.

ఆనాటి సాయంత్రం దాసు, మాష్టారు రామాపురపు పిల్లకాలువవొడ్డున కూర్చొని మాట్లాడి, చాల ప్రొద్దుపోయాక తిరిగి వచ్చారు—ఇంటికి తిరిగివచ్చిన మాష్టారిలో కొద్దిమార్పు కానవొచ్చింది. ఇన్నాళ్ళుగా మాష్టారికి మరొకరిని సంస్కరించటమే తెలుసుకాని, దాసుతో మాట్లాడాక తననెలా సంస్కరించుకోవాలో కూడ గోచరమైంది.

'మాష్టారూ చూడండి! నేనే తన సర్వస్వమని నమ్మిన ఓ అమాయకురాలిని ఎలా తిరస్కరించమంటారు? మీ పవిత్రభావాన్ని జానకమ్మగారిపట్ల చూపించారో, అదే భావాన్ని, అంతే పవిత్రతతో, నేనూ, నా సరోజపై ప్రసరింపనీయాలంటారా? లేదా?'అని దాసు ప్రశ్నిస్తే, మాష్టారు నిరుత్తరులై, సమాధానంకోసం తికమకపడి 'అవుననుకో దాసు' అంటూ అంగీకరించారు.

"అందుకే మాష్టారూ! మనస్ఫూర్తిగా, పవిత్రంగా నేను నమ్మినదానిని, త్రికరణశుద్ధిగా ఆచరించటానికి ప్రయత్నిస్తాను. కాదనే నైతికబలం మీకుందా?" అన్న దాసుకు ముక్తసరిగా 'లేదు' అనే సమాధానమిచ్చారు మాష్టారు.

ఆ రాత్రి మాష్టారిలో ఆలోచనా తరం

# ★ సంస్కర్త ★

గాలు ఉవ్వెత్తుగా లేస్తూ పడుతూ, చిందరగా ఛిద్రాలయ్యాయి. మథనపరిచాయి. దాసు వాదనలోనూ సత్యం లేకపోలేదనిపించింది. ప్రేమకు వివాహాలకు వర్ణభేదమొక పరిహద్దు కాదనిపించింది; అవును, దాసును ప్రేమిస్తున్నట్లు, సరోజ వ్రాసిన జాబులు కళ్ళముందర కన్పిస్తూ, దాసూ సరోజల బాంధవ్యాన్ని నిరూపిస్తుంటే, కాదటానికి తనకేం హక్కుంది? సాంఘిక నియమాల పేరుతో, దాసును నీచంగా వర్తించమంటూ శాసించటానికి యెవరికి అధికారముంది? అసలీ దోషభూయిష్టమైన సమాజధోరణి నెందుకు సంస్కరించకూడదు?

అవధాని మాష్టారిలో వున్న మరొక సద్గుణం—తన విధానము లోపభూయిష్టమని గ్రహిస్తే తక్షణం సరిదిద్దుకోగల ఉదారతే.

తెల తెలవారుతూనే కొండంత ఆశతో వచ్చింది సీతమ్మగారు, "ఏం నాయినా" అంటూ. "అవును పిన్నిగారూ! దాసు చెప్పిందాంట్లోనూ అర్థం లేకపోలేదు. అయినా యీ కాలంలోనూ పాత ఆచారాలను, నియమాలను పట్టుకు వూగులాడటం కూడ వాంఛనీయం కాదు. కాలమాన పరిస్థితులనుబట్టి మనుషులూ మన సత్వాలూ మారాలి" అంటూ మొదలెట్టి, చివరికి "వాళ్ళిద్దరి అభీష్టప్రకారం చేయటం తనకిష్టమే" నన్నట్లు తేల్చిచెప్పారు మాష్టారు. సీతమ్మగారు మారు మాట్లాడలేకపోయారు. అవధానిలాంటి అబ్బాయి చెప్పటం దానికి తను తిరిగి మాట్లాడటమూ, అనుకొంది.

కాని సరోజ తండ్రి వెంకయ్యగారు తన పిల్లను దాసుకిచ్చి వివాహం చేస్తాడా అన్నది మరో ప్రశ్న. ఈ భారం మాష్టారిమీదే పడ్డది.

సమస్యలతో అతిసులువుగా పోట్లాడగల మాష్టారికి, యీ సమస్యా పరిష్కారంలో మాత్రం కొన్ని చిక్కులు ప్రారంభమయ్యాయి. వెంకయ్యగారు అందరిలాంటి మనిషి కాదు. మీ అమ్మాయిని దాసుకిమ్మని మాష్టారుగాని మరెవ్వరైనాగాని చొరవచేసి అడిగితే, తక్షణం ఆ అమ్మాయిని మరొకరికిచ్చి చేతులు కడుక్కోనేరకం. రామాపురంలో మాష్టారికి తెలియనివారు కాని మాష్టారుదగ్గరకు రానివారుగాని లేనేలేరని చెప్పాలి, ఒక్క వెంకయ్యగారిని మినహాయించి. వెంకయ్యగారి విషయం చెప్పాలిసివస్తే, ఆయన అతి ఖచ్చితమైన మనిషి. ఒకరితో లావాదేవీలు మరేలాంటి సంబంధాలు పెట్టుకొనే మనిషి కాదు. 'కులాసానా' అని ప్రక్కవాణ్ణి పలకరించే పాపానా పోడు; పోనీ, మరెవ్వరైనా క్షేమసమాచారాలను కూర్చి వాకబు చేస్తే, మోమాటానికైనా వారికి తిన్నగా సమాధానమిచ్చే మన స్తత్వమూ కాదాయనది. ప్రక్కవూరిలో దగ్గయోగం జరిగితే, ఇక్కడ మడిగోచీపెట్టి జాగ్రత్తపడేపాటి మానవుడు.

మాష్టారి, 15 ఏండ్ల మాష్టరుగిరిలో 20 ఏండ్ల జ్ఞానసముపార్జనలో వివిధ మన స్తత్వాలుగల వారిని చూచినా, వెంకయ్యగారి పాత్ర కొత్తగానే వుంది.

మాష్టరుగారికి మాత్రం దాసునో ఒడ్డున పారవేయాలనే సంకల్పం బలపడింది. అందుకే వుదయాన్నే పొలం వెళుతూన్న వెంకయ్యగారికెసి ఓ నమస్కారాన్ని పారవేసి, 'కులాసానా' అంటూ సాదరంగా పల్కరించారు. తీరా దానిఫలితం చూచాక తానా పనిచేయటం సమయోచితం కాదేమో ననిపించింది.

ఎలాంటివారినైనా, తన సంస్కరణాస్త్రాలతోనూ, వాగ్ధోరణితోనూ తన వారినిగా చేసుకోగలననే, మాష్టారి నమ్మకం రెండవసారి దెబ్బతింది. ఒకసారి దాసుదగ్గర—మరోసారి వెంకయ్యగారివద్ద. కాని ఈ సారి మాష్టరు పట్టుదల మరీ ఎక్కువైంది!

మాష్టారు రాత్రింబవళ్లు తన జీవితనౌకను చుక్కాని కావాలనే తాపత్రయంలో నిమగ్నులయ్యారని గ్రహించిన దాసుకు మాష్టారిమీద అమితమైన భక్తిశ్రద్ధలు గురికుదిరాయి.

అవధానిగారు కొద్ది దినాలలోనే గ్రహించిన మరికొన్ని ముఖ్యమైన విషయాలతో తమ కార్యక్రమాన్నే మార్చి మరో నూతన స్వరూపాన్నిచ్చారు.

గాలి తాకిడికి విచ్ఛిన్నమైన మేఘావళిలా చిక్కులన్నీ విడబడి పోవటానికి కారణభూతురాలైన మగో పాత్ర సమయానికి తారసిల్లింది మాష్టారి దృష్టిపథంలో. ఆమె పూర్వ సువాసిని-సుశీలమ్మగారు.

సుశీలమ్మగారు, బాలవింతువుగా రామాపురంలో తన జీవనయాత్ర సాగించింది. సుశీలమ్మగారిలోనూ చాల ప్రత్యేకత వుంది. ఆమెలోనూ చాల అభిప్రాయాలు, లెక్కలేనన్ని ప్రతిభలు యక్షనిక్షిప్తమై వున్నాయి. వాటిలో అనన్య సామాన్యమైన ప్రతిభ, యెదటివారెంతటివారైనాసరే, యిట్టేవారి మనసులోని అంతరార్థాన్ని గ్రహించివేయగల శక్తి, ప్రతివాదు లెంతటి ఘటికులైనా, నిమేషమాత్రంలో వారిని తనవాదనతో లొంగదీసుకోగల శక్తి ఆమెకు కరతలామలకాలు. అసలా రామాపురంలో మాష్టారి ప్రతిభమీద దెబ్బతీయగల సమర్థతగలిగివుండి సబబుగా వుండటానికి కారణం, కొద్దో గొప్పో ఆమెకు మాష్టారి విధానాలు నచ్చటం వలన, ఆమెకు పురాణశ్రవణంలో ఆసక్తి వుండటంమూలాన్నేమో.

సామాన్యంగా తినా, గుడువా వున్న స్త్రీలు ముఖ్యంగా వితంతువులు, యెవరికీ తగాదాలు పెట్టకుండాను, అటుమాట ఇటు ఇటుమాట అటు చెప్పకుండానూ వుండలేరు. కాని అంతటి శ్రీమంతురాలైన సుశీలమ్మగారలాంటిది మాత్రంగాదు. అనవసర విషయాలలో కల్పించుకోదు. అంత అవసరమేవస్తే కొద్దో గొప్పో తనకు లాభించనిది అసలు కల్పించుకోదు. ఇదే ఆమెలోని ప్రత్యేకత. రామాపురంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన క్రొత్తలోనే మాష్టారికి సుశీలమ్మగారిని గురించి యెవరో మాటల సందర్భంలో చెప్పారు. ఆనాటినుండి సుశీలమ్మగారు కొద్దిగా పరిచయమే.

పురాణ కాలక్షేపానికి వేంచేసిన సుశీలమ్మగారిని మాష్టారు ఆరోజు శ్రద్ధగాపలకరించి మంచీచెడ్డా వాకబుచేసి, ఆమె భక్తిని ప్రశంసించారు. తిరిగీ వెళ్ళిపోయేముందొకసారి కన్పించమని చెప్పారు. పురాణశ్రవణానంతరం సుశీలమ్మగారు 'విశేషమేమంటూ' ఆప్యాయంగా ప్రశ్నించారు.

"అబ్బే మరేం లేదు," అంటూ మాష్టారు దాసు సమస్యను ఆమె ముందర పడవేసి సత్వర పరిష్కారమార్గాన్ని అభ్యర్థించారు. "సుశీలమ్మగారూ! ఈ భారం మీమీదుంచాను, కాదనకండి" అని మరీ మరీ చెప్పారు.

సుశీలమ్మగారు కాదనలేదు, అవుననలేదు. చిరునవ్వు నవ్వి "ఆలోచిద్దాం మాష్టారూ! ఆఅమ్మాయి నాదగ్గరకు పాటలు నేర్చుకోవటానికి వస్తుంది. అసలు దాని మనసులో ఏముందో తెలుసుకోవాలిగా!" అంది.

"కనుక్కోవటానికేముంది? ఆ అమ్మాయి దాసుకు వ్రాసిన జాబు నేను చూచాను. తన తల్లితండ్రులు తన మేనరికం చేయాలని చూస్తున్నారని, కానీ తను దాసునే వివాహమాడటానికే నిశ్చయించుకొన్నానని వ్రాసింది కాబట్టి మీరు ఆ అమ్మాయిని కనుక్కోనాల్సిందల్లా, సాహసించి పట్టణానికి ఒంటరిగా రిజిష్టరు పెళ్ళికి రాగలదేమో కనుక్కోవటమే" అన్నారు అవధానిగారు.

సుశీలమ్మగారు మళ్ళీ చిరునవ్వు నవ్వి "ఎంతటి అమాయకులండీ మాష్టారూ! 'మీరు మాట్లాడే జాబు దాసుకు నెలరోజుల క్రితం అందింది. అంటే మన వ్యవధి '30 దినాలు' మీరే చెప్పారుగా 18 రోజులలో భారత యుద్ధంలాంటిదే ముగిసిందని. ఎవరిమనసులు, ఎప్పుడు ఎలావుంటాయో, ఎలామారతాయో

(47-వ పేజీ చూడండి)

అబద్ధం చెప్పటానికి భయపడింది. అది, "వాళ్లు చెప్పింది నిజమే" అన్నట్టు తల ఆడిస్తూ, "కాదు" అన్నట్టు తోక అడ్డంగా ఆడించింది.

ఇది చూచి శివుడికి అనుమానం కలిగింది. ఆయనదివ్యదృష్టి వల్ల అంతా గ్రహించేశాడు. బ్రహ్మ చేసిన మోసం ఆయనకు అర్థమయింది.

ఇంతలో విష్ణుమూర్తి, శ్రీశైలంలో శివుణ్ని పూజించటం పూర్తిచేసి అక్కడికి వచ్చాడు. శివుడికి ఆనందమయింది. "బ్రహ్మవిష్ణులలో విష్ణువే నిస్సందేహంగా గొప్పవాడు," అని తీర్పు చెప్పి వాళ్లిద్దరినీ శివుడు వారి వారి లోకాలకు పంపేశాడు.

బ్రహ్మ ప్రేరేపణకు లొంగి తనకు దొంగసాక్ష్యం చెప్పినందుకు మొగిలిపువ్వుమీదా, నందిమీదా శివుడు ఆగ్రహం చెందాడు. "ఈనాటి నుండీ నువ్వు నాపూజకు పనికి రాకుండా పోవుదువుగాక," అని మొగిలిపువ్వును శపించాడు.

"నువ్వు తలఆడించి అబద్ధం చెప్పావు. తోక ఆడిస్తూ నిజం చెప్పావు. కాబట్టి ఇకనుంచీ నా సమక్షంలో నీతల అపవిత్రంగానూ, తోక పవిత్రంగానూ వుండిపోతుంది," అని నందిని శపించాడు.

అందుకనే, మొగిలిపువ్వుతో శివుణ్ని పూజించరాదనీ, శివాలయంలోకి వెళ్లినప్పుడు నంది తోకమీద కన్నుఉంచి శివుణ్ని దర్శించాలనీ పెద్దలు అంటుంటారు. ★

## మగవాడి బిడియం

(28-వ పేజీ చూడండి)

అన్నట్టు మరచాను. అతని అత్తవారిది హైదరాబాదే.

ఆమె "బంగారపు గాజులకి అలంకారంగా వున్న చెయ్యి"ని పైకెత్తి లేత వేళ్ళతో చిన్ని గడ్డాన్ని నొక్కుకుంది. 'ఆఁ సరేగాని అదేం భోజనమండీ? నాకు గాభరా ఎత్తుకొచ్చింది. కారం చస్తుందేమోనని ఎంత నెయ్యి వేసినా మంచినీళ్ళ గ్లాసులు కాళీచెయ్యడం తప్పితే ఒక్క ముద్ద నోట్లో పెటుగున్నారు కాదు. పైగా అంత సిగ్గేమిటండీ, ఈ సెల్లాళ్ళూ ఇలాగే తిన్నారా ఏమిటి? మళ్ళీ గుమ్మం దాటకుండా నాకు బుద్ధొచ్చేలా చేశారు. అమ్మొయ్య రాత! తినడం కూడా చేతగాని మొగాళ్లు దొరికారు' అని "ఆ కలకంఠి తియ్యగా" మెత్తగా చీవాట్లు వేసింది. "ఆచరణ కమలాలు సాగిపోతూ వుంటే"– అంటే ఆమె మేడ దిగిపోతూవుంటే–'ఆఁ!' అని నోరు తెరుచుకుని కూర్చున్నాడు శాస్త్రి.

ఇంతలో దగ్గరలోనే ఒక కోకిలకకంఠం కిలకిల నవ్వింది. తటాలున తలవాల్చేశాడు మగవాడు! ★

## గది అబ్బాయి

(32-వ పేజీ తరువాయి)

వెంటనే అగ్నేయశర్మగారితో "ఏంశర్మగారూ. మీకు సమ్మతిమేనా?"

"ఒక పెద్దమనిషి చెప్పుతున్నప్పుడు నేనెప్పుడూ కాదన్ను" అన్నారాయన. పోతే గది అబ్బాయిమాట. అతను కొస్త ఇరుకున పడ్డాడు. తను కోరకపోయినా, మధ్యవర్తిత్వం వహించిన పెద్దమనిషిమాట తాను కాదంటే బాగుంటుందా? ఒక క్షణం ఆలోచించాడు. వేదమూర్తి గది అబ్బాయిని "నువ్వేం చెప్పతావన్నట్లు" చూసాడు. ఆ అబ్బాయికూడా అంగీకరించాడు.

రెండు రోజులు పోయాక అర్థరాత్రివేళ గదికుర్రాడు ఉన్నట్లుండి కెవ్వుమన్నాడు. ఆ వీధి వీధంతా పోగుబడ్డారు. ఆ గదికుర్రాడు పులి ఎదురైన మేకలా చూసాడు. అగ్నేయశర్మగారేమిటన్నారు. మాట్లాడ్డు. చేతి సౌంజ్ఞలచే అడిగాడు శ్రీబాబు. దానికీ సమాధానం లేదు. 'గాలిదోషం'గా నిర్ణయించారు చేరినవారంతా. ఆ అబ్బాయికి విశ్రాంతి అవసరం అని నిర్ణయించారు.

నాలుగురోజులు పోయాక తిరిగి మళ్ళీ కెవ్వుమన్నాడు — ఆ గదికుర్రాడు. కెవ్వుమనడంతోనే, అప్పుడే వీధిలోకి వచ్చిన శ్రీబాబు "అయ్య బాబోయి!" అని అరిచాడు. ఇంకేం! గాలిదోషం పూర్తిగా నిజం!

మర్నాడుదయమే కాళీచేసాడు గదికుర్రాడు. ఆ గది ఇప్పటికీ కాళీగా రోడ్డుకేసి చూస్తూనే ఉన్నది. అడపాతడపా శ్రీబాబు అర్థరాత్రివేళ కేకలు పెడుతూనే ఉన్నాడు. ఇవతలకు రావడానికి హడలిపోతున్నాడు శ్రీబాబు. మనసులో అగ్నేయశర్మగారి ఇల్లు చూస్తూ "వెధవ కొంప" అనుకుంటూ ఉంటాడు అప్పుడప్పుడు! ★

## సంస్కర్త

మనం చెప్పగలమా చెప్పండి? ఆ అమ్మాయిని సంప్రదించి, చెపుతా..." అంటూ సాగిపోయింది.

మాష్టారికి 'ఎంత అమాయకులండి మీరు' అనేమాటలు చెవుల్లో గింగురుమన్నయ్. "అవునేమో? స్త్రీలతో విషయాలు!" అనుకొన్నారు.

అనుకొన్నదానికంటె, ఈ సమస్యా పరిష్కారం చాల ఆలస్యమైపోయింది. ఈమధ్యలో మరెన్నో విపరీతసంఘటనలేర్పడ్డయి; సమసిపోయాయి.

* * *

వెంకయ్యగారికూతురు, దాసుమీద మనసు మార్చుకొని – సుశీలమ్మగారు అడిగినప్పుడు దాసెవరో తనకు తెలియదని, తనకు మేనరికం, పూర్తిగా యిష్టమని చెప్పేసింది. ఈవిషయం విన్నదాసు – సమాజంమీద, స్త్రీలమీద, జీవితంమీద పట్టరానంత ద్వేషంతో తల్లి వారించినా వినకుండా సన్యాసుల్లో కలుస్తానంటూ వెళ్ళిపోయాడు. సీతమ్మగారు లబోదిబోమన్నారు.

ఇందటి దారుణ విషాద సంఘటనకే, అందరూ విచారాశ్చర్యాలు పొందుతుంటే– మరో మహాదారుణ సంఘటన రామాపురంలోని ఆ బాలగోపాలాన్ని చకితుల్ని చేసింది. పది ఏండ్లనాడు రామాపురం చేరిన అవధాని మాష్టారు, నిష్క్రమించారా వూరి నుంచి. కారణ మెవ్వరికీ తెలియదు–ఒకే వొకవ్యక్తికి తప్ప—

* * *

దాసు-సరోజల ప్రేమకలాపంలో యదార్థ స్థితిని బయటపెట్టి చాల సహాయం చేసింది సుశీలమ్మగారు.

కాని ప్రతిఫలం లేనిది చీపురుపుల్లైనా అక్కడనుండి యిక్కడి పెట్టే మనస్తత్వం కాదామెది. దాసుకు చేసిన సహాయానికి ప్రతిఫలాన్ని ముందే ముట్టచెప్పాలని పట్టుపట్టి నెగ్గించుకొంది. ఒంటరి జీవితాన్ని అనుభవిస్తున్న మాష్టారిని మనసా, వాచా వూహింపరాని, వుచ్చరింపకూడని కోరిక కోరి, ఏనాడో దూరమైన యిహ లోక వాంఛను తీర్చుకొంది మాష్టారి నుండి. అవధానిగారూ స్వార్థంతో గాని, మనసును అదుపులో పెట్టుకోన లేక గాని యిలాంటి పని చేయలేదు. కేవలం పరోపకార చింతతోనే లేకుంటే దాసు సమస్యను, సమస్య

# ★ రాగరేఖలు ★

కుంటూ బడిపంతులు వుద్యోగంలో మిగుల్చుకుంటూ రెండెకరాల భూమినికూడా సంపాదించుకున్నాడు ఆ వూళ్ళోనే.

కరణంగారి యిద్దరి కొడుకులలోనూ సోమేశ్వరావు యూనివర్శిటీలో చదువుకుంటున్నాడు. అతనికి తెలివితేటలు ఎక్కువో, అందమెక్కువో వెంటనే తేల్చి చెప్పడం కష్టమే! అలాంటి సోమేశ్వర్రావు తన ఎఱ్ఱని గుండెల్లో చిన్న వరహాల్ని దాచుకున్నాడు. అతని హృదయపుగదిలో ఒక్క వరహాలు చిత్రమే వ్రేలాడుతోంది అతను ఆనర్సు చదువుతున్నాడా, శలవుల్లో యింటికి వచ్చినప్పుడు వరహాలుతో చిన్న పిల్లవాడిలా ఆడుకునేవాడు. పచ్చీసుపాళీ, వైకుంఠపాళీ, క్లీరమ్మీ...యిలాంటివే. అంతసేపూ వీటితోనే గడపలేక వరహాలికి చదరంగంకూడా నేర్పాడు. సోమేశ్వర్రావు జ్ఞాపకంవస్తే వరహాలు గుండెల్లో జాజిపువ్వులు విరుస్తాయి. వొళ్ళంతా సన్నని జల్లు కురుస్తుంది. కాని - వరహాలికి అతనిమీద వున్న అభిమానం ప్రేమో - కాదో యింకా నిర్ధారణగా తెలియడంలేదు.

పంతులమ్మగారితో వాళ్ళింటిదాకా వెళ్ళిసాగనంపి చక్కా వచ్చింది వరహాలు. యింటికివచ్చి పెరట్లో వాళ్ళమ్మతో ఏదో మాట్లాడుతోంది. వీధిలో పోష్టుమేను కేక పెట్టాడు.

'రత్నమాలగారట. వున్నారామ్మా.' తల్లితో పంతులమ్మగారి సంగతులు చెపుతోంది. తలవని తలంపుగా వినిపించిన పోష్టుమేను గొంతుక ఆమెను కంగారుపెట్టింది. 'ఎవరది...' అంటూ ఛంగున వీధిగుమ్మంలోకి చక్కా వచ్చింది. కూడా రమణమ్మ అనుసరించింది.

పోష్టుమేను కాగితం తీసి యిచ్చాడు. "దీనిమీద...యిక్కడ...సంతకం పెట్టండమ్మా" అన్నాడు.

"నేనే!!" ఆశ్చర్యపోయింది వరహాలు. అతని పెన్ను తీసుకుంది. కె. రత్నమాల. అని తెలుగులోనే సంతకంచేసింది. రత్నాల్లాంటి అక్షరాల్ని మురిసిపోతూ చూస్తున్న పోష్టుమేను "వ్రాలు పెట్టండమ్మా" అన్నాడు. అతను ఒక పెద్దపెట్టెతీసి యిచ్చాడు. చెప్పి వెళ్ళిపోయాడు.

"ఏమిటే...అదీ!" అంది రమణమ్మ. కళ్లు మిలమిల మెరిపిస్తూ చూస్తోంది.

వరహాలు కంగారుపడుతోంది. గుండెలు కొట్టుకుంటున్నాయి. త్రాళ్ళు కత్తితో కోద్దామా అనుకుంది. 'అమ్మా! కత్తేదే?' అంది.

కాగితాలు, త్రాళ్ళు తీసేసింది. చిన్న పేకజీ పెట్టె. పోష్టుమేను చేతిలో పెద్దదిగానే కనిపించింది. జాగర్తగా మొద్దిగించి, మూత తెరిచింది. కాగిత ముక్కలన్నీ తీసి విడిగా పారేసింది. ఆశ్చర్యపడింది. కళ్ళు రెపరెపలాడాయి. మిరుమిట్లు క్రమ్ముతుండగా దంతపు పెట్టెపైకి తీసి, మూత తెరిచింది. మూతకు లోపలి వెంపున 'రత్నమాలకు— సోమేశ్వర్రావు ప్రేమతో...' వల్లని అక్షరాలతో మెరిసే గులాబీరంగు కాగితం అంటించి వుంది. ఆ వాక్యాల్ని ఎన్నిసార్లో చదువుకుంది. రెండు పేర్లూ కలిపి మనసులో మననం చేసుకుంది. ఆశ్చర్యంగా చూస్తున్న తల్లితో "సోమేశ్వర్రావు ప్రజంటు పంపేడే అమ్మా!" అంది. దూరాల్లోకి చూపులుసారించింది

రమణమ్మ కూతుర్ని గోముగా చూసింది. విలాసంగా నవ్వింది. హుందాగా లోపలికి వెళ్ళిపోయింది.

పెట్టిలోపల స్నోబుడ్డి, పౌడరు డబ్బా, తిలకం సీసా, గోళ్లరంగు, లిప్‌స్టిక్కు వగయిరాలన్నీ అందమైన అరల్లో, ఒక రకమైన దంతపు భరిణల్లో వున్నాయి—ఒకటి రెండు ఖాళీ అరలుకూడా వున్నాయి. ఒక దాంట్లో సన్నగా మడచివున్న కాగితాల దొంతు కనిపించింది. తీసింది. గబగబా చూసింది. పెద్ద ఉత్తరం వ్రాశాడే అనుకుంది. ఉత్తరాన్ని పరికిణీలో దోపుకుంది. పెట్టె చేత్తో పట్టుకుని "మూసవే అమ్మా" అంటూ తల్లిదగరకు వెళ్ళింది. చిరునవ్వును తళతళలాడిస్తూ కళ్ళలో కాంతులను చిందిస్తూ గదిలోకి వెళ్లింది వరహాలు. జాగ్రతగా ఉత్తరం చదవనారంభించింది. ప్రతి అక్షరం దగ్గరా ఆగుతూ, మళ్ళీ మళ్ళీ శాంతంగా చదువుకుంటోంది. 'నా హృదయంలో ప్రతినిత్యం ఎన్నో హారతులు వెలిగించి, నీకే నీరాజన మిస్తున్నాను. నా గుండెలలో నీమీద వున్న ప్రేమకి యిది యొక సూచన కాదని నాకు తెలుసు. ఐనా ఇంతకంటె దారిలేదు. గ్రహించి అనుగ్రహిస్తావు కదూ' అన్న పంక్తుల్ని మళ్ళీమళ్ళీ చదివింది.

తనగుండెల్లో కాపురిస్తూన్న పసివలపుల బంగారంతో ఆ అక్షరాలికి పూత పెట్టింది. కళ్లకద్దుకుంది. ఎందుకలా చేసిందో తెలియలేదు. కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. ఎప్పుడూ యిలాంటి అనుభవాన్ని ఊహించనైనాలేదు. లేతగుండెకి సోమేశ్వర్రావు ప్రేమ పులకరింపు కలిగించింది. కొత్త సిగ్గు ముగ్గను తొడగింది.

తనకి అతనే భర్త అయితే...యెంత బావుంటుంది!

ఎక్కడినుంచీ, ఎప్పుడూ, తనకింత గౌరవము లభిస్తుందనుకోలేదు. తనూ ఒక నాయికవుతున్నాను కదా అని గర్వించింది. సంతోషం పట్టలేకపోయింది. గిరగిరా తిరిగిపోయింది. అద్దంలో ముఖం చూసుకుంది. తన చెక్కిళ్లను మృదువుగా నిమురుకుంది.

## 4

గబగబా కరణం గారింటిలోకి వెళ్ళింది. సీతమ్మగారితో మాట్లాడుతూ, యాదాలాపంగా పడకగదిలోకి పోయింది. సీతమ్మగారికి పాపం! ఆడపిల్లలు లేరు. అంచేతనే వరహాలంటే ఎంతో చనువామెకి. గదిలో, గోడమీద సోమేశ్వర్రావు తనవేపే చూసి నవ్వుతున్నాడు. సీతమ్మగారు బయటికి వెళ్ళారు. చుట్టూ చూసి కావిడిపెట్టె ఎక్కి సోమేశ్వర్రావు పటం తీసింది వరహాలు. ఒక్కసారి తన గుండె కద్దుకుంది. చెంపలు నీటితో తడిశాయి. పెదవులమీద చిరునవ్వులు సముద్రకెరటాల్లా ఆడుకుంటున్నాయి. కనురెప్పలు చిలిపిగా అల్లల్లాడుతున్నాయి.

వంట చేసుకోడానికి అప్పుడే మడికట్టుకుంటూన్నది సీతమ్మగారు. ఆమె దగ్గరకు వెళుతూ, మరచిపోయి, 'అత్తయ్యా!' అని కేకేసింది. చప్పున నాలుక కరుచుకుంది వరహాలు. సీతమ్మగారు ఆ విషయాన్ని గుర్తించలేదు. "ఏమమ్మా!" అంది. "వెడతానండి!" అంది వరహాలు.

"అవునుగాని. యీ వేళ నీ పుటిన రోజుట కదమ్మా! నా తెలివి మండిపోనూ, నేను మరచేపోయానుసుమీ!!" అంది సీతమ్మగారు. దబ్బున మడివదలి వచ్చింది గదిలోకి వెళ్ళింది. సోమేశ్వర్రావు పటం యింకా అటూ యిటూ వూగుతూన్న సంగతి ఆమె కనిపెట్టనేలేదు! కావిడిపెట్ట

## సంస్కర్త

గానే వదలి, తన ఏకైక జీవితాదర్శమైన 'సంస్కరణ'కు దూరం కావలసి వచ్చేది. జీవితంలో ఓటమి నొప్పుకోవాల్సి వచ్చేది. అందుకే మాష్టారు సంస్కార చింతతోనూ, సమస్యా పరిష్కారాభిలాషతోనూ, వేళకాని వేళల్లో, స్థలం కానిస్థలాలో సుశీలమ్మగారిని కలుసుకోవాల్సి వచ్చింది.

* * *

బాను సంస్కరింపబడ్డాడో లేదో, సుశీలమ్మగారు మాష్టారి పురాణాలలోనూ గీతాబోధలలోనూ పరమసత్యాలను నీతినియమాలను గ్రహించుకొన్నారో లేదో-అనవసరం.

'అవధాని మాష్టారు మాత్రం 'సంస్కర్తే' ★